నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

మంగళవారం 17 అక్టోబర్ 2023 | TUESDAY, OCTOBER 17, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 12


- సీఎం గుండెల నుంచి వచ్చిన పథకాలు..
- గత మ్యానిఫెస్టో వంద శాతం అమలు
- విలేకరుల సమావేశంలో స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

-వివరాలు 8 లో..



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

## కేసీఆర్ చెప్పింది చేస్తారు.. చేసిందే చెబుతారు

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్‌బ్లాక్



- ప్రజల ఆశీర్వాదంతో హ్యాట్రిక్ సాధిస్తాం..
- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో పలువురి చేరిక
- రెండు గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర

జీవన్‌రెడ్డికి గజమాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు, బీఆర్ఎస్ కార్యకర్తలు

8





# సకల జన సంబురం

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షం
- కేసీఆర్ వరాలపై అంతటా ఆసక్తికర చర్చ
- ఆకట్టుకుంటున్న కేసీఆర్‌బీమా, సౌభాగ్యలక్ష్మి, సన్నబియ్యం హామీలు
- కొత్త పథకాల హామీపై జనంలో ఆసక్తి
- పాత పథకాల కొనసాగింపు.. సాయం పెంపు
- దసరాకు ముందే బీఆర్ఎస్ తెచ్చిన మ్యాని'ఫెస్టివల్'

3

**సకల జనుల** హితమే లక్ష్యంగా రూపొందిన బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. ప్రజా సంక్షేమమే పరమావధిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన వరాల జల్లుపై అన్ని వర్గాల్లో ఆనందం వెల్లువెత్తుతున్నది. సన్నబియ్యం, కేసీఆర్ బీమా, సౌభాగ్యలక్ష్మి వంటి ఆకర్షణీయ పథకాలపై ప్రజల్లో ఆసక్తికర చర్చ జరుగుతున్నది. ఇప్పటికే రూపాయికి కిలోబియ్యం పథకంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు కడుపు నిండా బువ్వ పెడుతున్నది. మరోసారి అధికారంలోకి వస్తే రేషన్‌షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తామని కేసీఆర్ చేసిన ప్రకటన.. పేద ప్రజలను ఆకట్టుకున్నది. అలాగే, ప్రతి కుటుంబానికీ బీమా ధీమా కల్పించడం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, పేద మహిళలకు నెలకు రూ.3 వేల గౌరవభృతి, రైతుబంధు సాయం, ఆసరా పింఛన్ల పెంపు వంటి హామీలు జనాల్లోకి బలంగా వెళ్లాయి. అలాగే, ఉద్యోగులు, అగ్రవర్ణాలు, మైనార్టీల సంక్షేమానికి కూడా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో హామీలు ఇవ్వడంపైనా అన్ని వర్గాల్లో సంతోషం వ్యక్తమవుతున్నది. మొత్తంగా ఎక్కడ చూసినా కేసీఆర్ ఇచ్చిన హామీలపైనే విస్తృతంగా చర్చ నడుస్తున్నది.

– మోర్తాడ్/వర్ని/ముప్కాల్, అక్టోబర్ 16



## విస్తృతంగా తనిఖీలు

ఎన్నికల నేపథ్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా నిఘా వేసి సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో భారీగా నగదు పట్టుబడుతున్నది. సోమవారం వేర్వేరు ప్రాంతాల్లో కలిపి రూ.11.37 లక్షలను స్వాధీనం చేసుకున్నారు.

-వివరాలు IVలో..





బోధన్‌లో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఫాతిమా

## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

పల్లెపల్లెన బతుకమ్మ సంబురాలు జోరుగా సాగుతున్నాయి. మహిళలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

-లోపలి పేజీల్లో..



